www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 13 జూన్ 2023



పిల్లలు పాఠశాలల్లో ఉండాలి : కలెక్టర్

నెల్లూరు: చదివే వయస్సులో ఉన్న పిల్లలను బడికి పంపే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ చేపట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పిల్లలు పనిలో కాకుండా బడిలో ఉండాలి.. పిల్లలు బడికి - పెద్దలు పనికి .. పిల్లలు చదువు కోవడానికి, ఆడుకోవడానికి ఒక్క అవకాశం కల్పించండి.. పిల్లల చదువే - ప్రగతికి ముడు.. , పిల్లల హక్కులు కాపాడండి - వారి భవిష్యత్తు కు బంగారు బాట వెయ్యండి అన్న నినాదాలు చేస్తూ కలెక్టరేట్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం. వెంకటేశ్వర రావు, అసిస్టెంట్ కమిషనర్ గౌస్ బాషా, ఐసిడిఎస్ పిడి సౌజన్య, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్, చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, ఉన్నారు.

'మత్తు' 'మందు' 'మాయ' రోగం..!

'మత్తు...మందు...కలిపి మాయ రోగంగా మారుతోంది.. ఒకప్పుడు పోలీసులను చూసి వణికే వ్యక్తులు ఇప్పుడు భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆకతాయిలు., పోకిరులు, రౌడీలు, గూండాలు, గంజాయి బ్యాచ్‌లు ఏదొక రాజకీయ పార్టీలతో తిరుగుతున్నారు. ఏం చేసినా మా వాళ్లు చూసుకుంటారనే ధోరణితో వ్యవహిస్తున్నారు. గంజాయి, మందు సేవించి నిత్యం గొడవలు, హత్యలు సాగుతున్నాయి. ఇటీవల మహిళలను టార్గెట్ చేస్తున్నారు. పట్టపగలే భయం లేకుండా తీసుకెళ్లి అత్యాచారం, యత్నాలు, ప్రయత్నాలు చేస్తున్నారు. చట్టాలు సీరియస్‌గా ఉన్నా వారికి ఎక్కడం లేదు. నిన్న కందుకూరులో మూగ, చెవిటి దళిత మహిళలపై అత్యాచాయత్నానికి ప్రయత్నం చేశారు. నిన్న పట్టపగలు మరో మహిళపై అత్యాచారం చేశారు. ఈ సంఘటలతో ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొంటున్నాయి. బయటకు వెళ్లాలంటే భయపడిపోతున్నారు..

- మహిళలపై పెరుగుతోన్న ఆకృత్యాలు
- భయభ్రాంతుల్లో ప్రజలు
- పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సమావేశం వేగంగా మారుతున్నా మనుషుల్లో మార్పు రావడం లేదు. యువత చెడుమార్గంలో పయనిస్తుంది. మద్యంతో ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే, గంజాయితోపాటు మత్తు పదార్థాలు హల్ చల్ చేస్తున్నాయి. పోలీసులు నిత్యం దాడులు చేసి పట్టుకుంటున్నా గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు జరుగుతున్నాయి. పోలీసులను చూసి హడలెత్తిపోయే వ్యక్తులు ఇప్పుడు వారినే భయపెట్టే పరిస్థితులకు వచ్చారు. మద్యం సేవించి ఎప్పుడు, గొడవలకు దిగుతున్నారు.హత్యలు సాగిపోతున్నారు. తప్పుచేసిన వారిని పోలీసు స్టేషన్‌లను తీసుకెళ్లినా క్షణాల్లో రాజకీయ నేతలు బయటకు తీసుకొస్తున్నారు. ఆకతాయిలు, రౌడీలు, గుండాలు అంతా అధికారపార్టీ నేతల వెనుక తిరుగుతున్నారు. ఏం చేసినా మా నేతలు చూసకుంటారు అనే భావం కనిపిస్తుంది. పోలీసులు సైతం రాజకీయ నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారు. మంచి పోస్టింగ్‌ల కోసం వారు ఏం చెబితే అది చేస్తున్నారు. రాజకీయ నేతలు ఆ పోకిరి బ్యాచ్‌లే తమకు ఓట్లు తెచ్చిపెడుతాయని బహిరంగంగా చెబుతున్నారు. తప్పుచేసినా వెనకేసుకు వస్తున్నాయి. దీంతో నిత్యం ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో మరింత శృతి మించిపోయారు. మహిళలు బయట తిరగాలంటే భయపడిపోతున్నారు. బజారుకు వెళ్లితే ఎక్కడ తాగుబోతులు వచ్చి దాడులు చేస్తారోననే భయం. కుటుంబాలతో బయటకు వెళ్లినా పోకిరి బ్యాచ్‌లు ఏదో గొడవలకు దిగుతున్నారు. బయటకు వెళ్లి ఇంటికి ప్రశాంతంగా వస్తామో లేదో అనే భయం జనాల్లో కనిపిస్తుంది. తప్పులు చేసినా పోలీసులకు చెప్పకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఫిర్యాదు చేస్తే, ఎక్కడ ఇళ్లపై దాడులు చేస్తారోననే భయం ప్రజల్లో కనిపిస్తుంది. శివారు ప్రాంతాల్లో మద్యం బాబులు ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పోలీసులు ఏం చేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

మహిళలపై అకృత్యాలు..!

ఆడది రాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని చెప్పిన బాపూజీ మాటలు

ఇటీవల మహిళపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తుల అరెస్టు దృశ్యం (ఫైల్)

ఆటుచింది. పగలు కూడా ప్రశాంతంగా తిరిగే పరిస్థితి కనిపించడం లేదు. ఆదివారం జరిగిన సంఘటన ఆందోళన కలిగిస్తుంది. ఆదివారం గాంధీబొమ్మ సెంటర్ నుంచి మహిళలను తీసుకెళ్లి గొలగమూడి రోడ్డు ప్రాంతంలో అత్యాచారం చేశారని తెలుస్తోంది. ఇందులో కొందరు యువకులు పాల్గొన్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పగలు ఆటోలో తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నారు. ఆమెను విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇందులో ఏది వాస్తవమో తెలుసుకుంటున్నారు. ఈ సంఘటనతో ఒక్కసారి జిల్లాలో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కందుకూరు పట్టణంలో కూలీ పనులు చేసుకునే 32 సంవత్సరాల దళిత మహిళ..(ప్రతి రోజూ కందుకూరులో పనులు చేసుకొని పక్కన ఉన్న తమ స్వగ్రామం మాచవరంలో ఆటోలో వెళ్తుంది.. అదే సమయంలో రాత్రి సమయంలో గస్తీ తిరుగుతోన్న ఇద్దరు యువకులు (గుర్కా) ఖాకీ దుస్తుల్లో ఆమెను వెంబడించారు. అప్పుడు సమయం రాత్రి 11.30 గంటలు మరో వ్యక్తి ఆటోలో వచ్చి ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి బలవంతంగా లాక్కెళ్లారు. కేకలు వేయడంతో అటుగా వెళుతోన్న దామోదర్ అనే వ్యక్తి డిశకు ఫోన్ చేశాడు. వెంటనే స్పందించిన కందుకూరు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఆమెను రక్షించి, క్షేమంగా ఇంటికి చేర్చారు.పోలీసు కంట్రోల్ రూం నుంచి మొదట కందుకూరు సిఐ, ఎస్ఐలకు కాల్ రావడం వెంటనే నైట్ డ్యూటీలో ఉన్న ఎస్ఐ, కానిస్టేబుల్, హోంగార్డ్ కేవలం మూడు నిమిషాల్లోనే 12.43కు నేర స్థలానికి చేరుకున్నారు. పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌కు చెందిన కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకుని ముగ్గురు నేరస్తుల్లో ఇద్దరిని సంఘటన స్థలంలోనే పట్టుకున్నారు. పోలీసులు చర్యలు తీసుకుంటున్నా, చట్టాలు బలంగా ఉన్నా గంజాయి, మద్యం మత్తులు ఏం చేస్తున్నామో తెలియని పరిస్థితుల్లో కొందరు వ్యక్తులు రెచ్చిపోతున్నారు. మత్తు పదార్థాలు నియంత్రి, యువతను కాపాడాల్సిన అవసరం ఉంది. పోలీసులు కఠినంగా వ్యవహరించక పోతే పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం కనిపిస్తోంది. ఎస్పి ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిఉంది..

నేడు జిల్లాకు 'యువగళం'..!

ఘన స్వాగతానికి భారీ ఏర్పాట్లు - 'ఆనం' ఆధ్వర్యంలో సమీకరణలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం నేడు జిల్లాలో అడుగుపెట్టనుంది. నేడు సాయంత్రం 5.10 గంటలకు కడప జిల్లా నుంచి జిల్లా సరిహద్దు ఆత్మకూరు మండలంలో అడుగుపెట్టనుంది. నారా లోకేష్‌కు భారీ స్వాగతం పలకడానికి జిల్లా నాయకత్వం భారీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరు కానున్నారు. ఆత్మకూరులో ఏర్పాట్లను ఎంఎల్ఏ ఆనం రామనారాయణరెడ్డి దగ్గరుండి చూసు కుంటున్నారు. చిత్తూరు నుంచి ప్రారంభమైన యాత్ర ఇప్పటి వరకు 1581 కిలో మీటర్లు సాగింది. నేడు బద్వేల్ పాదయాత్ర ముగించుకొని 4 గంటలకు పిపికుంట క్యాంప్ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుంది. 4.20 గంటలకు బద్వేల్ ఫారెస్ట్ రేంజ్ 1లో యువతతో సమావేశం నిర్వహిస్తారు. 4.40 నిమిషాలను మహిళలతోనూ, 5 గంటలకు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. 5.10 గంటలకు ఆత్మకూరు సమీపంలో జిల్లాలోకి ప్రవేశిస్తుంది. అక్కడ భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి ఆపార్టీ నేతలు ఘన

యువగళం పాదయాత్ర ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న 'ఆనం'

స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నేతృత్వంలో జిల్లా స్థాయి ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటి వరకు చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూల్ జిల్లాలో పెద్ద ఎత్తున యువగళం సాగింది. దీనిని తలదన్నేలా నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి ఇటీవల టిడిపిలో చేరారు. ఆయన నియోజకవర్గంలో యాత్ర సాగుతుండడంతో తన సత్తా ఏమిటో చూపం చాలని చూస్తున్నారు. 7.30 గంటలకు కదిరినాయుడుపల్లిలో స్థానికులతో సమావేశం నిర్వహిస్తారు. 8. 15 గంటలకు నాయుడుపల్లి శివారులో విడిది కేంద్రంలో బస చేస్తారు. యువగళం జిల్లాలో నెల రోజుల పాటు సాగుతోంది..

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె పెంచల నరసయ్య మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం కాంట్రాక్ట్ కార్మికులను మాత్రమే పర్మినెంట్ చేస్తామని అది కూడా 2014 ముందు పని చేసే వారినే చేస్తామని చెప్పడం దారుణమన్నారు. మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న వారు నూటికి 90 శాతం దళితులు,

మాట్లాడుతున్న నాయకులు

గిరిజనులు కుటుంబాలకు చెందిన పేదలేనన్నారు. అటువంటి మున్సిపల్ కార్మికుల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసే దానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర, రూరల్ కార్యదర్శి నాగేశ్వరరావు, కిన్నెర కుమార్, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, చెన్నయ్య, మారుతి, వజ్రమ్మ, వెంకటమ్మ ఉన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

టిడిపి ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులను గాలికొదిలేసిందని వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని ఈదూరు హైస్కూల్లో జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ హరినారాయణ్‌లతో కలిసి మంత్రి గోవర్ధన్ రెడ్డి జగ నన్న విద్యా కానుక కిట్ల పంపి ణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద పిల్లల బంగారు భవిష్య త్తుకు బాటలు వేస్తూ చదువు ల భారమంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన భుజాల కెత్తు కున్నారన్నారని కొనియాడారు. కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక ద్వారా అందచేసిన వస్తువుల్లో ఏవైనా లోపాలుంటే విద్యార్థు లు 14417 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ చెప్పారు. వైసిపి కన్వీనర్ ఉ ప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, మాజీ కన్వీనర్ టం గుటూరు పద్మనాభరెడ్డి, తల మంచి సురేంద్ర బాబు, ఎంఈ ఓ వేణుగోపాల్ రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పాల్గొన్నారు. మండలంలోని సౌత్ ఆము లూరులో ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. హెచ్.ఎం. కె. వసంత లక్ష్మీ అధ్యక్షతన, ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస నాయుడు పాల్గొన్నారు. హెచ్ఎం వసంతలక్ష్మీ మాట్లాడారు.

కందుకూరు : కందురూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కొచ్చెర్ల ప్రసన్న చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను సోమ వారం విద్యార్థులకు అందజేశారు. ఫస్ట్ అసిస్టెంట్ మహాల్యా రావు, స్టాఫ్ సెక్రెటరీ పి ప్రసాదరావు, ఎస్.మాధవ రెడ్డి,టి.శ్రీనివాసరావు, చిత్తారి వెంక టేశ్వర్లు, ఎస్ విప్ర నారాయణ, ఎం.రమణయ్య, పి. మురళీ కష్ణ,జి. వెంకటేశ్వరరావు ఉన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు విడ్డూరం : వైసిపి

తోటపల్లిగూడూరు : బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగు తున్నా యని, కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు విమర్శించారు. విశా ఖలో జరిగిన బిజెపి సమావేశంలో రైతుల ఆత్మహత్యల గురించి అమిత్ షా వైసిపి పాలనపై చేసిన ఆరోప ణలను సురేంద్ర బాబు సోమ వారం ఖండించారు.

పోర్టు కార్మికులకు మెరుగైన వేతనాలు ఇవ్వాలి

నెల్లూరు :అదాని కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యం మెరుగైన వేతనాలు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పోర్టు క్లియరింగ్, ఫార్వార్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం స్పందనలో నాయకులు పోర్టులో కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్‌కు వివరించారు. నాయకులు మాట్లాడుతూ పోర్టులో కార్మిక చట్టాలను అమలు చేయకుండా 12 గంటలు కార్మికులచేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నప్పటికీ చట్టప్రకారం వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కార్మిక చట్టాలను యాజమాన్యం తుంగలో తొక్కి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి కార్మికులకు చట్టప్రకారం రావాల్సిన వేతనాలను యిప్పించి న్యాయం చేయాలని కోరారు. యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు, అల్లాడి గోపాల్, కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, కె.పెంచలనర్సయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

లోకేష్ పాదయాత్రలో 'ఇంటూరి'

కందుకూరు : బద్వేలు సమీపంలోని అట్లూరు మండలంలో జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆది వారం రాత్రి కందుకూరు నియోజ కవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ అభివద్ధి, కార్యక్ర మాలపై నేతలు లోకేష్‌కు వివరించారు. అనంతరం నైట్ క్యాంప్ వద్ద, ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో, లోకేష్ సమావేశం అయ్యారు.

కృష్ణపట్నంలో 'కాకాణి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, కష్ణ పట్నంలోని అతి పురాతనమైన, పవిత్రమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం, మహాకుం భాభిషేకంలో పాల్గొని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి , ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి కాకాణికి సంప్రదా యబద్ధంగా, శాస్త్రోక్తకంగా పూర్ణ కుం భంతో పాల్గొన్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు. దేశంలోనే పురాతనమైన దేవాలయాలలో ఒకటైన వేణుగోపాల స్వామి దేవాలయాన్ని అందరి సూచనలు, సలహాలతో పునర్ని ర్మాణం పూర్తి చేసుకున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమంతో పాటు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవాల యాలను అభివద్ధి చేస్తున్నా రన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కషి చేస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర రైతాంగంపై, సర్వేపల్లి ప్రజలపై వేణుగోపాల్ స్వామి, సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నారు.

పూజలు నిర్వహిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

రవాణా శాఖ సీనియర్ అసిస్టెంట్ మృతి

నెల్లూరు : రవాణా శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న లవకుమార్ అనారోగ్య కారణంగా మృతి చెందారు. రెండు నెలల నుంచి అనారోగ్య కారణంగా సెలవులో ఉన్న ఆయన సోమవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది కార్యాలయంలో లవకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

'ఆగ్రోస్' భారీ కుంభకోణంలో మంత్రి పాత్ర

టిడిపినేత సోమిరెడ్డి విమర్శ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అగ్రోస్ కుంభకోణంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాత్ర ఉందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కుంభకోణాన్ని బయటపెట్టింది. ప్రతిపక్షాల్లో, పత్రికల్లో కాదని, సాక్షాత్తు సిఎం జగన్ రెడ్డి ఆగ్రోస్ చైర్మన్ గా నియమించిన నవీన్ నిశ్చల్‌లేనన్నారు. రైతులకు పంపిణీ చేసే వ్యసాయ పరికరాల నుంచి అగ్రికల్చర్ స్మార్ట్ మీటర్ల వరకు అన్నింటిలోనూ అవినీతి జరిగిందన్నారు. వ్యవసాయ శాఖలో స్కామ్ లకు బాధ్యుడైన మంత్రి కాకాణిని వెంటనే బర్తరఫ్ చేసి, విచారణ జరపించాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారీగా అవినీతి పెరిగిపో యిందని, అక్రమాలను అరికట్టాల్సిందిపోయి పూర్తిగా గేట్లు ఎత్తేశారని విమర్శించారు. లోపాలను ఎత్తిచూపితే వాటిని సరిదిద్దకుండా ఎదురుదాడికి దిగడం ఆయనకు ఆలవాటుగా మారిందన్నారు. ఆగ్రోస్ లో రైతు పరికరాల పంపిణీలో భారీ కుంభకోణం జరుగుతోందని, చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ చైర్మన్ వైసీపీ నాయకుడు నవీన్ నిశ్చల్ సిఎంకు లేఖ రాశారని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు, ఫిర్యాదులు కాదు...ఏకంగా సిఎం నామినేట్ చేసిన నాయకుడే కుంభకోణాన్ని బయటపెట్టారన్నారు. ఈ క్రమంలోనే మీరు వద్దు..మీ వస్తువులు వద్దని దళిత రైతులకు వ్యవసాయ పరికరాలకు సంబంధించి అడ్వాన్సుగా చెల్లించిన రూ.24.60 కోట్లు వెనక్కి ఇచ్చేయాలని ఆగ్రోస్‌కు ఎస్‌సి ఫైన్సాన్స్ సంస్థ లేఖ రాసిందని తెలిపారు. నాసిరకమైన పరికరాలు, పట్టలు పంపడమే గాక అధిక ధరలకు విక్రయించాలని ఆగ్రోస్ సిబ్బందికి టార్గెట్ పెడితే వారు తిరగబడ్డారని తెలిపారు. కోర్టులో ఫైళ్ల దొంగతనం నుంచి దళితుల భూముల ఆక్రమణ, విశ్రాంత ఉద్యోగుల స్థలాల కబ్జా, కల్తీ మద్యంతో అమాయకుల బలి, పొదల కూరులో భూదందాలు, గ్రావెల్, మట్టి అక్రమ మైనింగ్ వంటి ఎన్నో పాపాల్లో నిత్యం తరిస్తున్న వ్యక్తికి మంత్రిగా బాధ్యతలు అప్పగించడం సిఎం చేసిన తప్పు అన్నారు. గోదావరి, కష్ణా జిల్లాల్లో తుపాన్ ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయి కష్టాల్లో ఉంటే కనీసం వారిని పలకరించే దిక్కులేకుండా పోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో పోలీస్తే ప్రస్తుతం ఒక్కో ట్రాక్టర్‌కు రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రేట్లు పెంచి రైతులను దోచుకుం టున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఏడాదిలో రూ.670 కోట్లు ఖర్చు పెట్టాం..మైక్రో ఇరిగేషన్ కోసం నేను మంత్రి అయిన మొదటి సంవత్సరం రూ.1290 కోట్లు ఖర్చు చేశామన్నారు. సమావేశంలో టిడిపినేతల బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతి ఒక్కరూ మాతభాషకు పునరంకితం కావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వి.ఆర్. కళాశాలలో శ్రీ వెంకయ్యనాయుడు గురువైన మోపూరు వేణుగోపాలయ్య స్మత్యర్థం నగరంలో ఏర్పాటు చేసిన 'గురువుకు వందనం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోపూరు వేణుగోపాలయ్య జీవిత విశేషాలతో రూపొందించిన "ప్రవచన సుధాకరుని వేణునాదం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. చక్కగా పుస్తకాన్ని రూపొందించిన మోపూరు వేణుగోపాలయ్య ఆత్మీయ బందం, రూపకల్పనా బందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమం ప్రారంభంలో చిన్నారులచే ఏర్పాటు చేసిన అన్నమయ్య కీర్తనల ఆలాపన కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ మాతృబాషలోనే ఒకరి భావాలను మరొకరికి సమగ్రంగా వివరించడం సాధ్యమౌతుందన్నారు. ముందు మాతభాష, తర్వాత సోదర భాష, అటుపైన పరభాషకు ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. పెద్దలను గౌరవిం చటం, ప్రకతితో కలిసి జీవించటం మన జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో రెండో విడత మనబడి నాడు-నేడు కింద చేపట్టి పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఎం హరినారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఎంఇఒలు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వారాంతపు ప్రగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలం వారీగా, స్కూల్ వారీగా పెండింగులో ఉన్న పనుల పురోగతిని సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ,రెండో విడత మనబడి నాడు-నేడు కింద మంజూరైన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మరుగుదొడ్లు, అదనపు గదులు, వంట గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి గంగాభవాని, నాడు నేడు పనుల పురోగతి, జగనన్న విద్యా కానుక పంపిణీ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదు తదితర అంశాలపై ఎంఈఓ లు, ఎండివోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈలు రంగవర ప్రసాద్, అశోక్ కుమార్, ఐటిడిఏ పిఓ మందా రాణి, ఏపీఈడబ్ల్యూఐడిసి ఈఈ హనుమంతరావు ఉన్నారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ ,వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ,డి ఆర్వో. వెంకట రమణమ్మ అర్జీలు స్వీకరించారు.స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు మళ్లీ రీఓపెన్ కాకుండా సరైన పరిష్కారం చూపించాలని సూచించారు.

కార్పొరేషన్ కార్యాలయంలో...

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ మేయర్ పి.స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు.

ఎస్‌పి కార్యాలయంలో..

స్థానిక ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమాన్ని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 104 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారన్నారు. ఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ అనధికార చీటీల విషయంలో నమ్మి మోసపోవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటువంటి ఫిర్యాదులపై లోతైన దర్యాప్తు జరిపి తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అడిషనల్ యస్.పి. (అడ్మిన్), ఎస్‌సి,ఎస్‌టి సెల్-2 , డిఎస్‌పి, దిశా డిఎస్‌పి, డిటిసి డిఎస్‌పి, డిఎస్‌పి ఏఆర్‌లు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు పట్టివేత

ప్రజాశక్తి-రాపూరు : రాపూరు-పెంచలకోన మార్గంలోని సైదాదుపల్లి గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న 9 ఎర్ర చందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామని రాపూరు సిఐ కోటేశ్వరరావు తెలిపారు.రాపూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీలు చేపడుతుండగా కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో వచ్చిన కారును ఆపి తనిఖీ చేశారు. కారు డిక్కీలో 9 ఎర్రచందనం దుంగలు ఉండడాన్ని గుర్తించి కారులో ఉన్న నలుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు.మరో ముగ్గురు స్మగ్లర్లు తప్పించుకున్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు 10 లక్షలు ఉంటుందన్నారు.

యువతిపై లైంగిక దాడి

ప్రజాశక్తి-నెల్లూరు :మందుల కోసం గాంధీబొమ్మ సెంటర్‌కు వచ్చిన ఓ యువతిని గుర్తు తెలియని కొందరు వ్యక్తులు మాటా మాటా కలిపి ఆటోలో ఎక్కించుకొని శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ బెదిరించి లైంగిక దాడికి పాల్పడిన ఘటన నగర శివారు ప్రాంతంలో ఆదివారం జరిగింది. పొగతోట ప్రాంతంలోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న తన సోదరికి తోడుగా ఉంటున్న ఓ మహిళ మందుల కోసం గాంధీబొమ్మ ప్రాంతానికి వెళ్లింది. మాయమాటలు చెప్పి ఆటోలో ఎక్కించుకొన్న వారు గొలగమూడి క్రాస్ రోడ్డు ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడటంతో భయంతో కేకలు వేయడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వేదాయపాళెం పోలీసులు ఘటన స్థలానికి రావడాన్ని గుర్తించిన నిందితులు తమ వెంట తెచ్చుకున్న వాహనంలో పారిపోయారు. పోలీసులు బాధి తురాలనికి వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆమె నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలతో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

టిడిపికి మహిళల మద్దతు : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు

మహిళలకు పూర్తిస్థాయిలో మేలు చేసింది టిడిపి ప్రభుత్వమేనని, అందుకే మహిళలంతా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిలుస్తున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన చేపట్టిన ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం, వరుసగా 3వ రోజు సోమవారం ఉదయం మహాదేవపురం పంచాయతీలోని అంకమ్మ తల్లి కాలనీ, కలవకూరి వారి కొష్టాలు, మాల్యాద్రి కాలనీ ప్రాంతాల్లో, సాయంత్రం మహాదేవపురం గ్రామంలో కొనసాగింది. నాగేశ్వరరావు గారితో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం గారు, నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ, పార్టీ మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరించడంతోపాటు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికష్ణ, పార్టీ నాయకులు గుళ్ళా సుధాకర్, గుళ్ళా కోటేశ్వరరావు, గుళ్ళా కొండలరావు, మల్లికార్జున, అలా రామకష్ణ, చిట్టా రామకష్ణ, చిట్టా బాబురావు, యనమల కొండయ్య, కలవకూరి నాగేంద్రం, కలవకూరి వెంకటేశ్వర్లు, పొటికలపూడి కోదండం, ఉత్తుపల్లి గిరిబాబు, రాధయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఉన్నారు.

విద్యావ్యవస్థలో అనేక మార్పులు

ప్రజాశక్తి-కోవూరు : విద్యలో అనేక మార్పులు, సంక్షేమ పథకాలు తెచ్చి కొత్త వరవడిని సృష్టించిన ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన గడప గడప కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్ బాబ్ రెడ్డి, ఎంపిపి ఛైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి శిరీష, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివని నరసింహులు రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల కమిటీ ఇన్‌ఛార్జి ఎంపిడిఓ మస్తాన్‌వలికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ దండు జాన్సన్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల రత్నయ్య, సెక్రటరీ సయ్యద్ కరీముల్లా పాల్గొన్నారు.

'సురక్ష బీమా'పై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి బీమా పథకాలపై సోమవారం బసినేనిపల్లిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి బీమా పథకాలు పేద మహిళలు, వృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎపిఎండిజిబ్ల్యు సుధాకర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ సుబ్రమణ్యం, సర్పంచ్ పెద్ది విజయమ్మ పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని మద్దూరుపాడు టిడ్కో ఇళ్ల యజమానులకు తాగునీరు, కరెంట్ వంటి సౌకర్యాలు తక్షణం కల్పించాలని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కావలి, మద్దూరుపాడులో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకొని కూడా అక్కడ ఉండలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత 4 ఏళ్ల పైబడి ఇళ్లను పాడుబెట్టినందు వల్ల చాలా ఇళ్లలో ద్వారబంధాలు చెదలు పట్టి ఉండటం, కనీస నీటి వసతి లేకపోవడం, కరెంట్ మీటర్లు పెట్టేదగ్గర కరెంట్ వైరులు దొంగతనము జరిగి ఉండటం, వీధి దీపాలు లేక పాముల బెడదతో అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇళ్లు ఇచ్చే ముందు అన్ని ఇస్తామని చెప్పి, కనీసం నీటి, కరెంట్ సదుపాయం కల్పించకుండా ఇంటి యజమానులను ఏలా ఉండగలరని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు పొట్ల సాయి, అలా శ్రీనాథ్, మస్తాన్, మణికంఠ, సుధీర్, వెంకయ్య ప్రవీణ్ పాల్గొన్నారు.

56 ఏళ్ల అపూర్వ కలయిక..

ప్రజాశక్తి - ఉదయగిరి : ఉదయగిరి ప్రాంతం విభిన్నమైన సంస్కృతి, సంప్రదాయాల మేలు కలయిక అని నెల్లూరు పూర్వ ఉప విద్యా శాఖాధికారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భిక్షుల పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో అనుబంధాలు, ఆత్మీయతలు ప్రేమ పూర్వకంగా ఉంటాయన్నారు. అందుకే తాను ఉపాధ్యాయునిగా మొదటి నియామకం, చివరికి రిటైర్మెంట్ ఈ ప్రాంతంలోనే కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 56 ఏళ్ల క్రితం 1967-68 సంవత్సరంలో ఎస్.ఎస్.ఎల్.సి. చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం స్థానిక ఆస్థానాలో గెట్ టుగెదర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ గురువు ఎండి.ఉస్మాన్ అలీని బహుమతి, మెమొంటోతో శిష్యులు ఘనంగా సన్మానించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి వచ్చిన మిత్రులు ఒకరినొకరు కౌగిలించుకొని ఆనందం పంచుకొన్నారు. కార్యక్రమంలో అఫ్జల్‌బాషా, జయరావు, షాజహాన్, జీలాని, వెంకట సుబ్బయ్య, రాజా మాస్సింగ్ మురే, జలీల్, శిఖామణి పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రాథమిక ఎస్.టి.పాఠశాలను ఎంఇఓ షేక్ మస్తాన్ వలీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో రెండో విడతలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, షేక్ షబ్బీర్, సయ్యద్ హుసేన్, రామకృష్ణ, విద్యా కమిటీ ఛైర్మన్ షేక్ మున్సర్, విద్యార్థులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సోమవారం కావలి ఆర్‌డిఓ కార్యాలయానికి వచ్చిన స్పందన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, భోజన పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి మాట్లాడారు. ఒంగోలు అమ్మనాన్న సేవాసంస్థ నిర్వాహకులు సుందరరెడ్డి రమేష్ కుమార్ సహృదయంగా సోమవారం మజ్జిగ, భోజనం సమకూర్చారని తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు పల్లక లోకేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వారాహి యాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని మండల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలిగిరి గ్రామంలో ఉన్న దేవాలయాలలో కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించి యాత్ర విజయవంతం కావాలని కోరారు. మండల ఇన్‌ఛార్జి కృష్ణంశెట్టి దిలీప్ కుమార్, అరిగెల శ్రీనివాసులు, మణికుమార్, శ్రీనివాసులు, సాయి, కోటి బాబు, రామయ్య, రమణయ్య, విజయ్‌కుమార్ మండల అధ్యక్షులు బండారి సత్యనారాయణ, కమతం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో శ్రీరాంపురం విజయం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో అలిచెర్ల బంగారుపాలెం గ్రామంలో రెండు రోజుల నుండి రాష్ట్ర సతీష్‌నాయుడు యువసేన వ్యవస్థాపకులు సతీష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మత్స్యకారుల యువత వాలీబాల్ పోటీలు జరిగాయి. పోటీల్లో విజేతగా ప్రకాశం జిల్లా శ్రీరాంపురం టీం ప్రథమ స్థానం సాధించింది. ఆదివారం రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సతీష్ నాయుడు పాల్గొని విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో, విజేత శ్రీరాంపురం టీమ్‌కు రూ.30వేలు, గంజాం టీం రూ.20వేలు బంగారుపాలెం టీమ్‌కు రూ.15వేలు బంగారుపాలెం హోమ్ టీమ్‌కు రూ.10వేలు అందించారు. యువసేన సభ్యులు దామోదర్ నాయుడు, పీట్ల ప్రత్యూష, కావులు మత్స్యకార యువత పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక దళితవాడలో సోమవారం కావలి మాజీ ఎంఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమారరెడ్డి శ్రీ చెన్నకేశవ ఆలయానికి భూమి పూజ నిర్వహించారు. దళితులు ఆయనకు పాత బస్టాండ్ సెంటర్ వద్ద నుండి భాజా భజంత్రీలు, బాణాసంచాతో ఘన స్వాగతం పలికారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయానికి భూమి పూజ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సామంతల సురేష్ రెడ్డి, మేడా కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్లను ఎత్తేయడం దారుణం

